# ఉపోద్ఘాతము.

శ్రీకృష్ణదేవరాయఁడు ఆంధ్రులకు నిరంతరస్మరణీయుఁడు; సంస్కృత వాఙ్మయమునకు ఉదయనుఁడు ఎట్టివాఁడో ఆంధ్రవాఙ్మయమునకు అట్టి వాఁడు.

ఈరాజు నంతఃపురవృత్తాంతము పరంపరాగతముగా నిట్లు కలదు.

"ఒకానొకదినము రాయలు రాత్రి భోజనానంతరము పండితగోష్ఠిచే సభలో నిశీథముదనుకనుండి యాస్థానము చాలించి శయ్యాగృహంబునకుం జనిరి. అచ్చో నాతని పట్టమహిషి యంతకుమున్న హంసతూలికాతల్పంబునం గూర్చుండి చెలులతో ముచ్చటలాడుచు భర్త్రాగమనంబు వీక్షించుచుండి నిశీథమయ్యెఁ గావున నామె నిద్రాభరంబునకు నోర్వఁజాలక పరాకున వ్యత్యస్తముగ శయనించె. ఇట్లుండ నదంతరము వ్యత్యస్తశయానయైన నిజ మహిషిపాదనూపురరవం బాతనికిఁ గర్ణగోచరం బయ్యెను. తోడనె దిగ్గన లేచి మంచము పలుగెలంకులఁ బరికించి యచ్చోఁ బాదములుంచి నిద్రించు భార్యంగాంచి కారణమూహించుచుఁ గొంతవడకుఁ దెలిసి కోపించి...... పండ్లు పటపటం గొఱికి......యచ్చోటువాసి యింకొక భవనంబునకుం జని యచట శయనించెను......"

"ఇట్టి వృత్తాంతమునంతయుం నామె యరణపుకవియగు ముక్కు తిమ్మనఁ (నందితిమ్మన) చూచాయఁ గ్రహించి.........పారిజాతాపహరణం బను కథఁ గొని ప్రబంధము రచియింప నారంభించెను. అందు తొలియాశ్వాసమునకే తన యభిప్రాయము తేటపఱచి దానికిఁ దగు పద్యములు విరచించి...రాజునకుఁ దెలియఁబఱిచెను..." అనంతరము ఆకావ్యమునందలి 'నను భవదీయ దాసుని', 'పాటలగంధి' 'జలజాతాసన' అను పద్యములను వినఁగనే రాయలు

గజపతి.—రండు, రండు మాదళవాయులారా, రండు; కూర్చుండుడు. మేము పిలిపించిన కార్యము చాలగొప్పది. మీకు ఇదివరకే తెలిసియుండవచ్చును. కర్నాటకులు కనుమలనుదాటి పోట్లూరి సింహాద్రినద్ద దిగియున్నారు. ఇక్కడికి నాలుగు క్రోశముల మేరలో నున్నారు. నేడు రేపులో మన మీదికి వారి గుఱ్ఱపుదండు రాగలదు. మనము మొదటి తాణాలోనే వారిని కొట్టవలయును. ఈటలి మాదళవాయులారా, పరంపరాగతముగా మనరాజ్యము మీ పెద్దలవలనను మీవలనను నేటివరకు ఎట్టి హానియులేక నిలిచియున్నది. మీ పరాక్రమము అనంతమైనది. ఈసమయమున మీరు కర్నాటకులను పారద్రోలి మనరాజ్యమును నిలుపవలెను.

పాత్రులు.—మహాప్రభో, మాకొలిచిన వేలుపా, ఏలినవారు మమ్మింతగా వేడుకొనవలసిన పనిలేదు. తరతరములుగా గజపతుల సింహాసనమును మేము కాచుకొనియున్నాము. ఏలినవారు ఏమాత్రము జంకవలదు. మేముండగా ఈరాజ్యమును యమధర్మరాజు సయితము ముట్టలేడు. కాళహస్తి మొదలుకొని జగన్నాథపర్యంతం మనసీమ. ఎదుర ఎంచక, లోతు ఎరుగక, శత్రువులు చొచ్చివచ్చినారు. మంత్రాలోచనమీద వచ్చినవారుగారు. కేవలము అహంకారముచేత వచ్చియున్నారు. కనుక వారికే ముప్పు, మనకార్యమే మెప్పు. వారు యూయాయులు, మనము స్థాయులము. మన ప్రజలకందరికిని వారిని త్రోలవలెనని ఉత్సాహపుష్టికలదు. మరము పోరాడితిమా కర్నాటకం వారు నిలువలేరు. రేపు ఉదయమే ఏలినవారు మాకందరికిని తాంబూలమిచ్చితే చాలును. తెల్లవారులోపల అయుక్తపడి రాగలము. ఏలినవారు ఒక ప్రదేశాన రాజచిహ్నలతో, ఉన్నతస్థలమునుండి వేడుకచూస్తే చాలును. మేము ప్రదాగ్గరము జడమిచ్చి కర్నాటకమువారిని పారద్రోలి వారి దొక్కన భాండాగారాలనున్ను, ఏనుగ గుఱ్ఱాలనున్ను, మొంటెదొరలనున్ను హస్తగతం చేసుకొని ఏలినవారి సముఖాన నుంచగలము. ఆపైవిషయము ఏలినవారికే విదితము.

## స్థలకము 2.

### రాయల స్కంధావారము.

రాయలు మారువేషమున నడచుచు ప్రవేశించును.

రాయ.—[చేత నోటీకష్టము చూచుచు] కార్యము చెడిపోయినది. నాకీర్తి నాశమెట్టి ఆటంకమును లేక ఇంతవరకు వచ్చినది. ఇంతకాలమునకు ఈగజగతి పర్వతమునకు ఎగిరి పగిలిపోవు సమయము వచ్చినది. అమహాను భావుని మాటను పాటింపక శత్రుదేశముచొచ్చి ఇంతదూరము వచ్చినందుల ఫలమిది. కేవలము పరాక్రమము చేతనే సర్వము సాధింపగలనని తలంచితిని. అంతయూ అప్పాజీ నీతిగాని వేరుకాదు. షోడశపాత్రులు మహాపరాక్రమవంతులు. తెల్లవారులోపల మాశిబిరముపై బడుటకు సన్నాహములు చేసియున్నారు. యుద్ధరంగమున మాసైన్యము తేరుకొనునో! మొదటితాకా లోనే సమరమాయనున్నారు వారు చేసిన ప్రమాణములు చాలభయంకరము లుగా నున్నవి. పైగా వీరు మనవారు, దైవబ్రాహ్మణభక్తి గలవారు జగన్నాథోపాసకులు. ఇప్పుడేమి చేయవచ్చును. [ఆలోచించి] ఇప్పుడు అర్ధరాత్రియైనది. ఇంకను చాల ప్రొద్దున్నది. ఈమారువేషముతో నేపోయి అప్పాజీని నిగురలేపి ఆలోచించెద. ఇక్కట్టులోగదా మంత్రిని పరీక్షింపవలయును.

[నేపథ్యమునుండి—"ఓహోయి నరసింహులూ విన్నావా ఈమాట"

రాయలు.—మాశిబిరముచెంత నెవరో మాటలాడుచున్నారు విందము గాక. [అని వినును.]

[మరల నేపథ్యమున.—నరసింహులూ విన్నావా ఈమాట. ఉదయమైతే గజపతివారి దండు మనపాళెంమీద పడతావున్నారు. కర్ణాటకం వారిబలం నిలుస్తుందో నిలవదో. సురలని తరమడానికి పాత్రులు ఘోర ప్రమాణాలు చేసినారంట. అప్పాజీమాటలు వినక రాయలవారు ఇంతదూరం

